క్లుప్తంగా

నేడు సహస్ర తులసీదళార్చన

దాబాగార్డెన్స్ : కనకమహాలక్ష్మి దేవాలయంలో గురువారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సహస్ర తులసిపూజ నిర్వహించనున్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806091లో చెల్లించాలి. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసిన భక్తులు వివరాలు, పూజ జరిపించాల్సిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నంబరును 8985515989 నంబరుకు వాట్సప్ చేయాలి.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నూకరాజుకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జానకీరామ్

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 37వ వార్డులో మృతి చెందిన వాడమోదుల నూకరాజుకు ఆ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ బుధవారం నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ నాయకుడు సీతంరాజు సుధాకర్ అందజేసిన రూ.5 వేల ఆర్థిక సాయం నూకరాజు కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నొల్లు పోతుస్వామి, అకుల యేసు, రెయ్యి దేవిడ్‌రాజు, మీసాల అశోక్‌కుమార్, కాసారపు వాసు, సత్యవతి, కన్వీనర్లు నిమ్మకాయల ఆదిలక్ష్మి, సారిక దైవకుమార్ ఆనంద్, డాక్టర్ రమణ, శ్రావణ్, శేఖర్, ఎల్లాజీ, రోజా, రమణి గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి సంగీత విభావరి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత

దాబాగార్డెన్స్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించనున్న భక్తిసంగీత విభావరి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ నెల 15న కరకచెట్టు పోలమాంబ ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక సంగీత సేవా సంస్థ మెలోడీ క్రియేటర్స్‌చే నిర్వహించనున్న ఈ కార్యక్రమ పోస్టర్‌ను దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్. సుజాత తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలమాంబ ఆలయ ఈవో కె. గాయత్రి, మెలోడీ క్రియేటర్స్ అధ్యక్షుడు సీహెచ్‌వీ సత్యనారాయణ, కార్యదర్శి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి గుడివాడకు నివాళి



గుడివాడ గురునాథరావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దాబాగార్డెన్స్ : మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు 68వ జయంతిని పురస్కరించుకుని ఎల్‌ఐసీ బిల్డింగ్ వద్ద గల గురునాథరావు విగ్రహానికి 36వ వార్డు అధ్యక్షుడు మాసిపోగు రాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, కార్పొరేటర్ శశికళ, పలువురు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కుందేటి సుధాకర్, కడితి రమణమ్మ, కనకమహాలక్ష్మి, ఈశ్వర్ కిషోర్, జగన్‌మోహన్, నర్సింగరావు, రఫీ, పార్టీ నాయకుడు స్మిత్, బాబు, సావారపు రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మార్గం.. సుగమం



శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం ప్రధాన ద్వారం



కంచర వీధి నుంచి బీచ్‌రోడ్డుకు వెళ్లే రహదారి

- కనకమహాలక్ష్మి ఆలయం నుంచి ఘోషాసుపత్రి మీదుగా బీచ్‌రోడ్డుకు వెళ్లే రహదారి నిర్మాణానికి ప్రతిపాదన
- రూ. కోటీ 85 లక్షల అంచనా వ్యయం
- ఎమ్మెల్యే వాసుపల్లి చొరవతో రూపు మారనున్న వైనం



ప్రభుత్వ విక్టోరియా (ఘోషా) ఆసుపత్రి ప్రాంతం



ఘోషా ఆస్పత్రి నుంచి కనకమహాలక్ష్మి ఆలయానికి వెళ్లే రహదారి

దాబాగార్డెన్స్ : పాత నగరంలో ఇప్పుడిప్పుడే పలు అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. దశాబ్దాల నాటి సమస్యలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే పరిష్కారం అవుతున్నాయి. అందుకు నిదర్శనమే.. ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులు. జగదాంబ జంక్షన్ నుంచి టర్నర్ చౌల్ట్రీ, పూర్ణామార్కెట్, ఏవీఎన్ కాలేజీ డౌన్‌రోడ్డు, టౌన్‌కొత్తరోడ్డు, రీడింగ్‌రూమ్, కురుపాం మార్కెట్ మీదుగా పాతనగరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సమీపాన రాణిబొమ్మ వరకు రోడ్డు విస్తరణ పనుల గురించి చెప్పుకోవచ్చు. తాజాగా రూ.కోటీ 85 లక్షలతో 40 అడుగుల రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు జరిగాయి. ఈ నెల 19న కౌన్సిల్ సమావేశంలో పరిపాలన ఆమోదానికి సభ్యుల ముందుకు చర్చకు రానుంది.

రహదారి ఇలా..

జోన్–4 పరిధి 38వ వార్డు రీడింగ్ రూమ్ నుంచి శ్రీకనకమహాలక్ష్మి దేవాలయం, ప్రభుత్వ విక్టోరియా (ఘోషా) ఆస్పత్రి మీదుగా బీచ్‌రోడ్డు వరకు ఇరుకైన రహదారి ఉంది. ఈ రహదారిలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు కనకమహాలక్ష్మి ఆలయం ఉంది. ఈ దేవాలయం రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందింది. రాష్ట్రం నలుమూలల నుంచి చాలా మంది భక్తులు ప్రతిరోజూ అమ్మవారిని దర్శించుకుంటున్నారు. రహదారి ఇరుగ్గా ఉండడంతో యాత్రికులు, ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు ప్రతిరోజూ అసౌకర్యానికి గురవుతున్న విషయం తెలిసిందే. అంతేగాక ఈ రహదారిలోనే ప్రభుత్వ విక్టోరియా (ఘోషా) ఆసుపత్రి కూడా ఉంది. ఈ ఆసుపత్రి ప్రసిద్ధి గాంచినది. బ్రిటీష్ కాలం నాటిది. ప్రతిరోజూ అనేక మంది గర్భిణులు వైద్యం కోసం వస్తుంటారు. ఈ రహదారిని యాత్రికులు, పేషెంట్లు నిత్యం ఉపయోగిస్తుండడం వల్ల వాహనాల రద్దీ నానాటికీ పెరుగుతోంది. కొన్ని సందర్భాల్లో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి.

వాసుపల్లి చొరవతో..

యాత్రికులు, పేషెంట్లు, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యను స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేషకుమార్ గుర్తించారు. ఇటీవల దక్షిణ నియోజకవర్గానికి సంబంధించి జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయమై జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ కూడా రహదారి విస్తరణకు అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు.

రూ.కోటీ 85 లక్షలతో 40 అడుగులుగా రోడ్డు విస్తరణ..

రహదారి విస్తరణ ఆవశ్యకతను పరిశీలించిన అధికారులు ఇది మూడు ప్రధాన రహదారులైన హార్బర్ రోడ్డు, ఏవీఎన్ కళాశాల రోడ్డు, టౌన్ ప్రధాన రహదారికి అనుసంధాన రహదారిగా గుర్తించారు. దీని ప్రకారం రూ.కోటీ 85 లక్షలతో రీడింగ్ రూమ్ నుంచి కనకమహాలక్ష్మి ఆలయం, వీజీహెచ్ మీదుగా బీచ్ రోడ్డుకు 40 అడుగుల విస్తరణకు అంచనాలు రూపొందించారు. ఈ విషయమై ఈ నెల 19న జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో పరిపాలన ఆమోదం, టెండరు పిలిచి పని ప్రారంభించేందుకు సభ్యుల ఆమోదానికి ముందుకు రానుంది.

రాష్ట్రాభివృద్ధికి మళ్లీ జగనే సీఎం కావాలి



మాట్లాడుతున్న కార్పొరేటర్ పద్మావతి. వేదికపై ఆశీనులైన విల్లూరి, శ్రీధర్, నీలాపు, నీలకంఠం



పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు తదితరులు

- ఘనంగా ప్రారంభమైన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి?' కార్యక్రమం
- పార్టీ కేడర్‌కు దిశా నిర్దేశం చేసిన నాయకులు

అల్లిపురం : రాష్ట్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని 34, 35 వార్డుల కార్పొరేటర్లు తోట పద్మావతి, విల్లూరి భాస్కరరావు అన్నారు. క్లస్టర్–2 మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం అధ్యక్షతన అచ్చియ్యమ్మపేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 33,34,35,41 వార్డుల గృహసారథులు, కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి?' అన్న అంశంపై వివరించారు. నవంబర్ 1వ తేదీ నుంచి నెల రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, క్యాడర్ కృషి చేయాలన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, జగనన్న ప్రభుత్వం అత్యుత్తమ పనిని ప్రజలకు తెలిసేలా గృహసారథులు, గ్రామ, వార్డు వలంటీర్ల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలు జగనన్నను మాత్రమే నమ్ముతారని, బాబు చేసే తప్పుడు వాగ్దానాలు నమ్మరనే సందేశాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి, ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రతి గడపకూ తెలియజేయాలని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం మాట్లాడుతూ సీనియర్ నాయకులతో పాటు సచివాలయాల్లో ఒక రోజు గడిపి రాత్రి బస చేసే నాలుగు కార్యక్రమాలు రూపొందించినట్లు వివరించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 5 వరకు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డుల ఆవిష్కరణ, 5 నుంచి 7 గంటల వరకు పార్టీ జెండా ఆవిష్కరించడం, 7 గంటల నుంచి 9 గంటల వరకు వార్డు పెద్దలతో రాత్రి భోజనం, సచివాలయంలో బస, మరునటి రోజు ఉదయం 8 గంటలకు ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి? అన్న అంశంపై ఇంటింటి ప్రచారాన్ని కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నీలాపు రమణారెడ్డి, 41వ వార్డు ఇన్‌చార్జి, మండల కన్వీనర్ కోడిగుడ్ల శ్రీధర్, పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి లండా రమణ, కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు పాల శ్రీహరిరెడ్డి, 34వ వార్డు సీనియర్ నాయకుడు లింగం శ్రీను, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోణి దేవ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి? అన్న అంశాలకు సంబంధించిన ఏవీ ప్రదర్శించారు.

పలువురికి ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సాయం



దహన ఖర్చులకు ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహకారం అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

అల్లిపురం : నియోజవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఆపదలో ఉంటే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. పలువురికి ఆయన బుధవారం తన సొంత నిధుల నుంచి రూ.35 వేలు ఆర్థిక సహకారం అందజేశారు. 32వ వార్డు భీమ్‌నగర్‌కు చెందిన గొడ్ల అచ్చియ్యమ్మకు రూ.5 వేలు, అల్లిపురానికి చెందిన బ్రెయిన్ ట్యూమర్ పేషెంట్ పట్నాల శ్రీనివాసరావుకు రూ.5 వేలు, 37వ వార్డుకు చెందిన పెరాలసిస్ పేషెంట్ నరసమ్మకు రూ.5 వేలు ఆర్థిక సహకారం అందజేశారు. 30వ వార్డు కేజీహెచ్ వార్డుబాయ్ కాలనీకి చెందిన మరియదాసు దహన ఖర్చులకు గాను ఆయన కుటుంబ సభ్యులకు రూ.5 వేలు, 39వ వార్డుకు చెందిన పెరాలసిస్ వ్యాధిగ్రస్తునికి రూ.5 వేలు, 37వ వార్డుకు చెందిన నూకరాజు దహన ఖర్చులకు వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించి రాష్ట్రాభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, వార్డు ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానా అభివృద్ధికి రూ.50 లక్షల మంజూరు



షాదీఖానాలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సాధిక్

జగదాంబ : వన్‌టౌన్‌లోని షాదీఖానాకు అదనపు వసతులు కల్పించేందుకు మరో రూ. 50 లక్షల నిధులు జీవీఎంసీ మంజూరు చేసింది. 39వ వార్డులో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటైన షాదీఖానా కొన్నేళ్లుగా మరమ్మతులకు గురైంది. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ మహ్మద్ సాధిక్ ఈ షాదీఖానాను అందుబాటులోకి తీసుకురావాలని కృషి చేస్తున్నారు. మేయర్ హరివెంకటకుమారి, కమిషనర్ సాయికాంత్‌వర్మను అభ్యర్థించడంతో ముందుగా రూ. కోటి వరకు వెచ్చించి పనులు చేపట్టారు. అయితే ఆ నిధులు సరిపోకపోవడంతో మరో రూ. 50 లక్షలు మంజూరు చేశారు. అయినప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో మరో రూ. 50 లక్షలు మంజూరు చేశారు. దీంతో షాదీఖానాలో అదనపు గదులు, పుట్టి, బాత్రూంలు, ఏసీ హాల్, తాగునీటి సౌకర్యం, విద్యుత్, పార్కింగ్ తదితర వసతులు ఏర్పాటు చేస్తున్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి



జీవీఎంసీ గాంధీ పార్కులో నిరసన తెలుపుతున్న పౌరసంఘాల నేతలు

సీతమ్మధార : భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తూ ప్రజాస్వామ్యవాదులు, జర్నలిస్టులు, లాయర్ల మీద అక్రమంగా బనాయించిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పౌరసంఘాల నేతలు డిమాండ్ చేశారు. దాడులకు వ్యతిరేకంగా బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఉపా కింద అరెస్ట్ చేసిన వారందరినీ భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. న్యూస్ క్లిక్ కార్యాలయంపై, పాత్రికేయులపై ఢిల్లీ పోలీసులు చేసిన దాడిని ఖండించారు. ఈ కార్యక్రమంలో నేతలు పి.చంద్రశేఖర్, ఎం.లక్ష్మి, వెంకటలక్ష్మి, అనురాధ, లలిత, పద్మ, అన్నపూర్ణ, సలీం, వెంకట్రావ్, సూరప్పుడు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుమార్తె వైద్యానికి ఆర్థిక సాయం



దాసుకు ఆర్థిక సాయం అందజేస్తున్న కోడిగుడ్ల శ్రీధర్

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం జేఎస్‌ఎస్‌యూఆర్‌ఎం కాలనీలో నివసిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త, గృహసారథి దాసు కుమార్తె రోహిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో పార్టీ జేసీసీ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ బుధవారం పరామర్శించారు. వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కోడిగుడ్ల పూర్ణిమ తరఫున వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ వేళంగి జీరావుతో కలిసి రూ. 5 వేలు నగదు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను పార్టీ కార్యాలయంలో కలిసి ఆరోగ్యశ్రీలో చికిత్స అందేలా చూడాలని, ప్రమాదానికి కారకులైన వారిపై చర్యలు తీసుకునేలా పోలీసులకు ఆదేశించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, చుక్కా శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన గాత్ర కచేరీ

మద్దిలపాలెం : విశాఖ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో గాత్ర కచేరీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీఎండీఏ ప్రతినిధులు డాక్టర్ వీఆర్‌కే రాంబాబు, పైడా కృష్ణప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ప్రముఖ గాయని వంకా శృతి రవళి పలు కీర్తనలు ఆలపించి అలరించారు.

బీమా తక్షణ సాయం అందజేత



బాధిత కుటుంబానికి బీమా చెక్ అందిస్తున్న విల్లూరి

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డులో రసాబు కనకరాజు అనే వ్యక్తి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సచివాలయ సెక్రటరీలు, అడ్మిన్ వెంటనే ఆ కుటుంబానికి చెందిన రసాబు మంగ అనే మహిళకు రూ. 10 వేల చెక్‌ను కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ద్వారా అందజేశారు. మిగిలిన రూ. 90 వేల బీమా సొమ్ము తొందరలోనే అందజేస్తామని భాస్కరరావు తెలిపారు.

దేవీ నవరాత్రులకు పందిరి రాట



పందిరి రాట వేస్తున్న మన్యాల శ్రీనివాస్ దంపతులు

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 29వ వార్డు శ్రీకృష్ణ చైతన్య జిల్లా పరిషత్ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేవీ నవరాత్రుల ఉత్సవాల పందిరి రాట బుధవారం వేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులు పల్లా అప్పలరాజు, నక్క తాతారావు, బొట్టా మల్లి, టి. అప్పలరాజు, కోన కన్నబాబు, సీర అప్పలస్వామి, జి. గోపి, ఆర్. శేషు, పీతల చిన్నా తదితరులు పాల్గొన్నారు.

బాలికా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ హరనాథ్ తదితరులు

ఏయూ క్యాంపస్: ఆడపిల్లలను రక్షిద్దాం అనే నినాదంతో అంతర్ జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన వాల్ పోస్టర్‌ను బుధవారం ఏయూ సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.హరనాథ్ ఆవిష్కరించారు. సృష్టికి ప్రతి రూపమైన మహిళా మూర్తిని గౌరవించాలన్నారు. సంస్థ నిర్వాహకులు నరవ ప్రకాశరావు, విభాగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం



నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

సీతమ్మధార : సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తామని జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షుడు పడాల రమణ హెచ్చరించారు. బుధవారం జీవీఎంసీలో దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యల పరిష్కారం కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మున్సిపాలటీలో లేని సమస్యలు జీవీఎంసీలో ఉన్నాయన్నారు. అయినా పరిష్కారంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. సమస్యలపై అడిషనల్ కమిషనర్ (ఫైనాన్స్) వర్మకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, సత్యనారాయణ, దుర్గారావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ స్ఫూర్తితో అభివృద్ధికి కృషి



యాతపేట సచివాలయం పరిధిలో పారిశుధ్య పనులు చేయిస్తున్న కార్పొరేటర్ పద్మావతి

అల్లిపురం : ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి 'మీ ఇంటికి మీ కార్పొరేటర్' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా ఆమె బుధవారం వలంటీర్ పరిధిలో గల 50 ఇళ్లకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. దీంట్లో భాగంగా యాతపేట సచివాలయం పరిధిలో వలంటీర్ మీనాక్షి, కన్వీనర్లు దూడ అప్పారావు, గృహసారథులు రాజేష్, అప్పలరాజు, దానయ్యమ్మ, పిల్లి సత్తిబాబుతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లారు. వార్డులో పశుమాంసం అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రజల ఫిర్యాదుతో జోనల్ కమిషనర్ శివప్రసాద్‌కు సమస్యను వివరించారు. ఈ మేరకు స్పందించిన ఆయన తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పశుమాంసం వ్యర్థాల వల్ల దుర్వాసన వస్తుందని, పశువుల ఎముకలతో ఇక్కడ అక్రమంగా నూనె తయారు చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేయటంతో ఆమె పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఆయన ఆశయాల మేరకు అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి రోజు 50 కుటుంబాలను స్వయంగా కలుసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. ప్రజలు నేరుగా సమస్యలు తనకు విన్నవించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు లింగం శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండ నాలుకకు మందేస్తే..



కాలువతో కలిపి కాంక్రీట్ వేయటంతో మూసుకుపోయిన పూర్ణామార్కెట్ గేటు (వృత్తంలో)

జగదాంబ : జగదాంబ జంక్షన్ నుంచి వన్‌టౌన్ వరకు రోడ్డు విస్తరణ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే రోడ్డు విస్తరణ తర్వాత కాలువలు, రహదారి నిర్మాణానికి నిధులు విడుదల చేయడమే కాకుండా వెంటనే పనులు కూడా ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా ముందుగా పూర్ణామార్కెట్ నుంచి కాలువల నిర్మాణం ప్రారంభించారు. కాని అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు పూర్ణామార్కెట్ ప్రధాన గేటుకు కలిపి కాంక్రీట్ వేయడంతో గేటు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో వ్యాపారులు వారి లావాదేవీలు సాగక ఇబ్బంది పడుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి వెంటనే గేటును కాంక్రీట్ నుంచి బయటికి తీయాలని కోరుతున్నారు.

చురుగ్గా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే



పండా వీధిలో మహిళకు బీపీ చెక్ చేస్తున్న వైద్య సిబ్బంది

జగదాంబ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే వేగంగా జరుగుతోంది. జీవీఎంసీ 35వ వార్డులో ఆదివారం నుంచి ప్రారంభం అయిన సర్వే బుధవారం నాటికి గాజులవీధి, ప్రసాద్‌గార్డెన్స్ రెండు వీధుల్లో పూర్తి చేశారు. ప్రసాద్‌గార్డెన్స్ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కె. సందేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సర్వేలో ఏఎన్‌ఎంలు, సెక్రటరీలు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య వివరాలు సేకరించారు. బీపీ, షుగర్, హెచ్‌బీ చెక్ చేసి పలు రకాల టెస్టులు చేశారు. పరీక్షల అనంతరం పలువురికి టోకెన్లు అందజేసి వార్డులో ఈనెల 28న జరిగే వైద్య శిబిరానికి హాజరు కావాలని తెలిపారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి ఎస్వీ జోగారావు

సీతంపేట: కవిగా, కథకుడిగా, నాటక రచయితగా, వ్యాసకర్తగా, పరిశోధకుడిగా, విమర్శకుడిగా, సంపాదకుడిగా బహుముఖ ప్రజ్ఞతో ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించిన సాహితీ సంపన్నుడు ఆచార్య ఎస్వీ జోగారావు అని ఆచార్య వెలమల సిమ్మన్న కొనియాడారు. జోగారావు 92వ జయంతి సందర్భంగా సహృదయ సాహితీ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ ప్రిజం కళాశాలలో ఆయన సాహితీ ప్రసంగం చేశారు. జోగారావు చేసిన వచన కవిత్వం కమనీయంగా ఉంటుందని, సంప్రదాయ, ఆధునిక కవిత్వాల్లో అందెవేసిన చెయ్యని పేర్కొన్నారు. సభాధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకరరావు మాట్లాడుతూ జోగారావు రాసిన యక్షగాన వాఙ్మయ చరిత్ర ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు.